సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 8 అక్టోబర్ 2024
పేజీలు 8



## కాలుష్య రహిత నగరానికి చర్యలు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** కాలుష్యరాహిత నగరానికి విజయవాడ నగరపాలక సంస్థ చర్యలు తీసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నగర పరిధిలో జరుగుతున్న 2

# కలిసికట్టుగా జిల్లాను అభివృద్ధి చేద్దాం




- ఐదేళ్లలో జిల్లా స్థూల ఉత్పత్తి 15 శాతం పెంచడమే లక్ష్యం
- రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా కలిసికట్టుగా జిల్లాను అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్@2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగంగా సోమవారం కలెక్టరేట్లో జిల్లా మంత్రి, శాసనసభ్యులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి, పలువురు శాసనసభ్యులు పాల్గని జిల్లా అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో వారి అమూల్యమైన సలహాలు, సూచనలు చేశారు. సమావేశంలో తొలుత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర@2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకుగాను రాబోయే ఐదేళ్లలో జిల్లా స్థూల ఉత్పత్తి 15 శాతం పెంచాలని లక్ష్యంతో జిల్లా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయడానికి ప్రజాప్రతినిధుల సూచనలు సలహాలు తీసుకునేందుకు మిగతా 2లో

## దసరా మహోత్సవాలను స్వయంగా పర్యవేక్షించిన ఐ.జి., సీపీ, జిల్లా కలెక్టర్



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** నగరంలో అంగరంగ వైభవముగా ప్రారంభమైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు సోమవారం లా &ఆర్డర్ ఐ.జి. సి.హెచ్.శ్రీకాంత్, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు, జిల్లా కలెక్టర్ సృజన శరన్నవరాత్రి ఉత్సవాల్లో కీలకమైన చివరి నాలుగు రోజుల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు, అన్ని విభాగాలను సమన్వయపరచుకునేందుకు, ఏర్పాట్లలో లోటుపాట్లు

మిగతా 2లో



### లడ్డు ప్రసాదం నాణ్యతలో...

# రాజీపడేది లేదు

- అత్యంత నాణ్యత ప్రమాణాలతో లడ్డు ప్రసాదం తయారీ
- మూలా నక్షత్రం రోజు కోసం రెండున్నర లక్షల లడ్డూలు సిద్ధం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

వివరాలు 7లో...

## మెరుగైన వైద్య సేవలు

**సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు కృషి**

**కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య పరీక్షల పరికరాలు సమకూర్చడంతో పాటు, వివిధ సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో జిల్లా ఖనిజ నిధి (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్) వినియోగంపై పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)




## కాలుష్య రహిత నగరానికి చర్యలు

అభివృద్ధి కార్యక్రమాలపై శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చర్చించారు. అందులో భాగంగా పచ్చదనాన్ని మరింత నగర సుందరీకరణ, కాలుష్య నియంత్రణ కొరకు సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల అభివృద్ధి, తాగునీరు, నీటి సరఫరా, అనధికార నిర్మాణాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ మాట్లాడుతూ ప్రజల నగరంలో ఎక్కువ మొక్కలను నాటుతు, కాలుష్యరహిత సమాజాన్ని నిర్మించేలా నగర సుందరీకరణ చేయటానికి ప్రణాళిక సిద్ధం చేయమని అధికారులను ఆదేశించారు. కేవలం వాయువు కాలుష్యమే కాకుండా నీటిని కూడా సివేజ్ స్టేట్మెంట్ ప్లాంట్ల అభివృద్ధి ద్వారా శుద్ధి చేస్తూ నీటి కాలుష్యాన్ని చర్యలు తీసుకోమని అధికారులు అన్న ఆదేశించారు. నగరంలో అనధికార నిర్మాణాలు జరగకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, సూపరెండింటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, ఏ ఎస్ ఎన్ ప్రసాద్, సామ్రాజ్యం, చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, పి వో యు సి డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### దసరా మహోత్సవాలను స్వయంగా పర్యవేక్షించిన ఐ.జి., సీపీ, జిల్లా కలెక్టర్



ఉన్నాయా అనే విషయంపై స్వయంగా పర్యవేక్షించారు. ఈ నేపధ్యంలో మోడల్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ నుండి సి.సి.కెమెరాలల ద్వారా అన్ని ప్రాంతాలను పరిశీలించి అనంతరం మోడల్ గెస్ట్ హౌస్ నుండి నడుచుకుంటూ కొండపైకి, మెట్ల మార్గం, క్యూ లైన్స్ లను పరిశీలించి బందోబస్త్ లోని అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందించారు. అదేవిధంగా క్యూ లైన్ లలోని సామాన్య భక్తులకు అన్ని సదుపాయాలు అందుతున్నాయా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, రవాణా విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, దర్శనం సమయంలో అందరికి రెవెన్యూ, పోలీస్, అన్ని శాఖల వారు చేసిన ఏర్పాట్లలో భక్తులు సంతఅప్తి వ్యక్తం చేస్తున్నారా లేదా అనే విషయంపై భక్తులను అడిగి తెలుసుకుని వారి తెలిపిన అంశాలపై, ఈ వేడుకలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అందరికి అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పటిష్ట బందోబస్త్ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా మూలా నక్షత్రం రోజున చేయు ప్రత్యేక ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో లా & ఐ.జి. సి.హెచ్.శ్రీకాంత్, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుతో పాటు, జిల్లా కలెక్టర్ సృజన, డి.సి.పి.లు గౌతమి షాలి, ఏ.డి.సి.పి.లు ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కలిసికట్టుగా జిల్లాను అభివృద్ధి చేద్దాం







(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక విజన్తో ముందుకెళుతున్నారని అన్నారు. గతంలో హైదరాబాదును ఐటీ కి చిరునామాగా మార్చిన విషయం మంత్రి గుర్తు చేశారు. స్వర్ణాంధ్ర@2047 విజన్ డాక్యుమెంట్ను వచ్చే నవంబర్ 1న ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారని తెలిపారు. మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేసి సంపద సృష్టి, సుస్థిరాభివఅద్ధి లక్ష్యాలతో ఏపీని పేదరిక రహిత రాష్ట్రంగా చేయాలని ముఖ్యమంత్రి సంకల్పం అన్నారు. త్వరలో మచిలీపట్నం పోర్టు వస్తోందని, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులకు ఏపీ ముఖ్యంగా మచిలీపట్నం నాంది కాబోతోందని, తద్వారా ప్రపంచ స్థాయి జిల్లాగా నిలబెట్టవచ్చు అన్నారు. విద్యా, ఉపాధి రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. మరిన్ని కోర్సులు తేవాల్సిన అవసరం ఉందని, సాంఘిక సంక్షేమ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను పైకి తేవాలన్నారు. వాతావరణ సమతుల్యం, చెట్ల పెంపకం, ఉన్న నీటి వనరులు ఉపయోగించుకోవడం, ఉప్పు నీరు చొచ్చుకు రాకుండా కట్టడి చర్యలు తీసుకోవాలన్నారు. హేచరీస్, ప్రాసెసింగ్ ప్లాంట్లు అభివృద్ధి చేయాలన్నారు. హంసలదీవి, ఘంటసాల, కూచిపూడి, మంగినపూడి బీచ్ వంటి ప్రాంతాలలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి మచిలీపట్నం పర్యటనలో డంపింగ్ యార్డ్ పరిశీలించి, 10 కోట్లతో చెత్త నుండి సంపద సాధించడానికి చర్యలు తీసుకోవడం జిల్లా ప్రజల తరపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీ సోలార్ సిస్టం రెసిడెన్షియల్‌గా ప్రోత్సహించాలని, వ్యవసాయ మోటార్లకు కూడా విద్యుత్ ఆదా కోసం సోలార్ సిస్టం అనుసరించాలని, ఓపెన్ డ్రైన్ నిర్వహణ సరిగా లేదని, ఉయ్యూరు కంకిపాడు ఏరియాలో మినుము దిగుబడి బాగుందని, అయితే ఎల్లో మొజాయిక్ వైరస్ సోకుతోందని, నివారణ చర్యలు తీసుకోవాలని, దాల్వాకు అవకాశం ఇవ్వాలని రబీలో కూడా ధాన్యం కొనుగోలు చేయాలని ఈ ప్రాంత రైతుల కోరుతున్నట్లు తెలిపారు. పెనమలూరు ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు మాస్టర్ ప్లాన్‌లో ఉన్న ప్రత్యామ్నాయ రహదారులు అభివృద్ధి చేయాలని, ఇన్నర్ రింగ్, బైపాస్, ఓ ఆర్ ఆర్, ఇవన్నీ ఐదేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంతో ఉన్నారని తెలిపారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని అన్నారు.

గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రావెల్ ద్వారా రాయల్టీ ఎక్కువగా ఈ ప్రాంతం నుండి వస్తున్నదని, డిస్టిక్ మినరల్ ఫండ్ నిధులు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కేటాయించాలని అన్నారు. గతంలో అన్నపూర్ణగా పిలుచుకునే రాష్ట్రంలో బాగా పండే వ్యవసాయ భూములు రియల్ ఎస్టేట్ గా కన్వర్ట్ అవుతున్నాయని అన్నారు. ఉత్తమ విద్యా సంస్థలు రావాల్సిన అవసరం ఉందని, బ్రహ్మ లింగయ్య చెరువు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, గన్నవరంలో మీటింగ్ హాల్ లేదని, గెస్ట్ హౌస్ లేదని, వాటిని ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ విమానాశ్రయం విస్తరణ వేగంగా జరగాలని, పోలీస్ స్టేషన్‌లు, ఫైర్ స్టేషన్లను ఆధునికరించాలని, మల్లవల్లి పారి శ్రామిక వాడలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని, దీని విస్తరణకు మరింత భూమి సేకరించాల్సిన అవసరం ఉందని, రాబోయే రోజుల్లో బెస్ట్ సెజ్ గా రూపొందుతుందన్నరు.

పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ తోట్లవల్లూరు మండలంలో లంక గ్రామాల్లో వాణిజ్య పంటలు బాగా పండుతాయని, రైతులను ప్రోత్సహించాలని, పాముల్లంక వంతెన నిర్మించాలని, పామర్రు నియోజకవర్గంలో మెరైన్ ఫుడ్ ఎక్స్పోర్ట్స్ పరిశ్రమలకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని, బెల్ కంపెనీ రావడంతో ఈ ప్రాంతం ఇండస్ట్రియల్ కారిడారుగా అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ ఐటి హబ్ ప్రమోట్ చేయాలని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, ప్రైవేట్ రంగంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రానున్నదని, సత్వర అనుమతులు ఇవ్వాలని, ఎస్సీ, బీసీ సబ్ ప్లాన్ నిధులతో నిరుద్యోగ యువత ఉపాధి కల్పించాలని, వేస్ట్ టు ఆర్ట్ కళాఖండాలు ఆన్లైన్లో విక్రయాలు జరిపితే ఈరంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయం ఆక్వారంగాల ఆధారిత నియోజకవర్గం అని, టైలండ్ కావున సాగునీరు సరిగా అందని ప్రాంతమని, ఇరిగేషన్ కాలువలు తవ్వించి గట్లను పటిష్టం చేయాలని, డ్రైన్స్ పూడికతీత చేపట్టి, పొలాల ముంపు నివారణ చేయాలని, ఆక్వా రంగానికి కరెంటు సబ్సిడీ అందించాలని, లో వోల్టేజ్ సమస్య పరిష్కరించాలని, చేనేత కార్మికులకు వర్షాలకు నీట మునిగే మగ్గాలకు పరిష్కారం చూపాలని, చిన్న గొల్లపాలెం లో పర్యాటకం అభివృద్ధి చేయాలని, పాండ్రాక పీహెచ్సీలో వైద్య సిబ్బందిని నియమించాలని, పేడనలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి వేస్ట్ మేనేజ్మెంట్ చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలో చాలావరకు పాఠశాలలకు భవనాలు లేవని, నిర్మించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, బందరు ఆర్డిఓ కే స్వాతి, డ్రామా పిడి ఎన్నవి శివప్రసాద్, సిపిఓ గణేష్ కఅష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు



(మొదటిపేజీ తరువాయి)

శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి కలెక్టర్ సమీక్షించారు. జిల్లా ఖనిజ నిధుల నుండి గతంలో మంజూరైన పనులు వాటి పురోగతిపై కలెక్టర్ ఆరా తీశారు. పురోగతిలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మంజూరైన పనుల్లో ఇంకా గ్రౌండింగ్ కానీ వాటిని, టెండర్లు పిలవని వాటిని క్యాన్సిల్ చేయుటకు, కొత్త పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు పంపాలన్నారు. జిల్లా ఖనిజ నిధులతో తాగునీటి సరఫరా, ఆరోగ్య సంరక్షణ, విద్యా రంగాల్లో 55% నిధులు, రోడ్లు, వంతేనలకు 40 శాతం నిధులు వినియోగించాలనే నిబంధనలు కచ్చితంగా పాటించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్విప్మెంట్ ఏర్పాటు, సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక సదుపాయాల కల్పన, అంగన్వాడీ కేంద్రాల్లో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు, ఆక్వా ల్యాబ్స్ బలోపేత చర్యలు, తదితర పనులకు సంబంధిత శాఖల అధికారులు వెంటనే ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. వీటిని గవర్నింగ్ సమావేశంలో ఆమోదించుటకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా గనుల శాఖ డిడి శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణారావు, డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ జి గీతాబాయి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, డిసీహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారి జి రమేష్, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారతాధికారి ఫణి దూర్జటి, సిపిఓ గణేష్ కఅష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావేదిక





**పామర్రు అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను సత్వరం పరిశీలించాలనే లక్ష్యంతో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పామర్రు శాసన సభ్యులు వర్లకుమార్ రాజా పేర్కొన్నారు. సోమవారం పమిడిముక్కల మండలం వీరంకిలాకులో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మండల స్థాయి లో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గన్న ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలని లక్ష్యంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి సోమవారం ఈ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజల నుండి వచ్చే సమస్యలను తెలుసుకొని అప్పటికప్పుడు అధికారులకు సూచనలు అందించి వాటిని పరిష్కరింప చేయడమే ఈ ప్రజా వేదిక లక్ష్యమని తెలిపారు. గతంలో లేని విధంగా ఇటీవల సంభవించిన వరదల్లో నియోజకవర్గ పరిధిలోని 2300 ఇళ్ళకు పదివేల రూపాయలు వంతున ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందిన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పేదల అభ్యున్నతికి కృషి చేసేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రజలు కూడా తమ సమస్యలను అర్జీల రూపంలో అందించి తగు రసీదు పొందడం ద్వారా వాటిని పరిష్కరింప చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామ సర్పంచ్ ముళ్ళపూడి సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నవీన్ కుమార్, ఎండిఓ విఠల్ పాల్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి పెద్ద ఎత్తున వివిధ సమస్యలపై అర్జీలు అందాయి. ప్రధానంగా ఇళ్లస్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డులు నూతన గఅహనిర్మాణం మంజూరు కొరకు దరఖాస్తులు అందాయి. వీటిని నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే కుమార్ రాజా ఆదేశించారు.



## నాగసుధ మృతి ఎంతో బాధాకరం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి నాగసుధ అంత్యక్రియల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. కౌన్సిలర్ కుమ్మరి నాగసుధ (33) జ్వరంతో బాధపడుతూ అకస్మాత్తుగా ఆదివారం రాత్రి మృతిచెందిన విషయం తెలిసిందే. ఆమె పార్థీవ దేహానికి కొండపల్లిలోని ఆర్.సి.ఎం స్మశానవాటికలో సోమవారం అంత్య క్రియలు నిర్వహించారు. ముందుగా స్థానిక ప్రార్థనామందిరంలో ప్రార్థనలు చేశారు. సోమవారం కొండపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆమె పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగసుధ మృతి ఎంతో బాధాకరమంటూ వ్యాఖ్యానించారు. ఆమె మృతిని జీర్ణించుకోలేక పోతున్నట్లు పేర్కొన్నారు. తెదేపా నాయకులు కుమ్మరి శ్రీను ని, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాగసుధ పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న కలలకు జీవం



**ఘంటశాల, అక్టోబర్ 7, మేజర్ న్యూస్:** కనుమరుగవుతున్న కళలకు తాళం భజన భక్తసమాజాలు జీవం పోస్తున్నట్టు ఆకర్షిస్తుంది. మండల పరిదిలోని చిట్టూర్పు గ్రామం లో వేంచేసి యున్న శ్రీ బ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న కృష్ణా గుంటూరు జిల్లాల స్థాయి తాళం భజన, మురళీకోలాటం పోటీలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తుంది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గుత్తికొండ వరప్రసాద్ మాట్లాడుతూ మరుగున పడుతున్న మురళీకోలాటాలు, తాళం భజనలు కనుమరుగై పోకుండా ఉండాలనీ ఈ కళను నమ్ముకున్న కళాకారులు మరుగున పడకుండా ఈ కళలకు ఆజ్యం పోయటం జరుగుతుందన్నారు. సోమవారం 5వ రోజు శ్రీ వేణుగోపాల భక్త సమాజం వేములమడ, విఘ్నేశ్వర భక్తసమాజం శటారుపాలెం శ్రీదేవీకామాక్షీ రాజ్యలక్ష్మీ భక్త సమాజం చోరగుడి, శ్రీలక్ష్మీగణపతి భక్త సమాజం చినకళ్ళేపల్లి తాళం భజనలో పాల్గన్నట్లు ఆయన తెలిపారు.

## దేవీ నవరాత్రుల పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే



**పామర్రు అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం తాడంకి శివారు రెడ్డిపాలెం గ్రామంలో శ్రీ దుర్గ దేవి నవరాత్రుల సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా స్థానికులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఎమ్మెల్యే కుమార్ రాజా పూజల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో మహాచండీగా దుర్గాదేవి



**ఘంటసాల, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని శ్రీకాకుళంలో వేంచేసియున్న ముదిరాజుల రామాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీదుర్గాభవానీ దేవీనవరాత్రుల మహోత్సవంలో భాగంగా 5 వ రోజు సోమవారం మహాచండీగా దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ పీటల మీద కోడి చినవెంకటస్వామి, చినకృష్ణవేణి దంపతులు పీటల మీద వేదపండితులు వాడపల్లి సత్య శ్రీరామగణేష్ విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే ప్రతి రోజు ఉదయం 9 అమ్మవారికి పంచామఅతాలతో అభిషేకాలు నిర్వహించబడుననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలిచిన వారు ముందుగా కమిటీ వారిని సంప్రదించాలని కోరారు.



## లీడ్ శిక్షా అవార్డుల ప్రదానం

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్ గ్రూప్ భారతదేశంలోని అతిపెద్ద పాఠశాల అవార్డుల కార్యక్రమాల్లో ఒకటైన శిక్షా అవార్డులను విజయవంతంగా అందించింది. వరుసగా రెండవ సంవత్సరం, లీడ్ గ్రూప్ అందించిన శిక్షా అవార్డులు, భారతదేశంలోని విద్యార్థుల అభ్యాసాన్ని మారుస్తున్న విద్యా నైపుణ్యం పట్ల అచంచలమైన అంకితభావాన్ని కలిగి ఉన్న అసాధారణమైన పాఠశాలలు, పాఠశాల నాయకులను గుర్తించి వేడుక చేశారు. విద్యార్థుల నేతఅత్వంలోని సమావేశాలతో సహా పలు కార్యక్రమాల ద్వారా విద్యార్థుల విద్యలో తల్లిదండ్రుల ప్రమేయాన్ని ఇవి మెరుగుపరుస్తున్నాయని లీడ్ గ్రూప్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు సుమీత్ మెహతా వెల్లడించారు. స్కూల్ లీడర్‌షిప్‌పై మాస్టర్ క్లాస్ కూడా ప్రదర్శించినట్లు తెలియజేశారు

## డెలివరీ భాగస్వాముల ఆరోగ్యం, భద్రత కోసం అమెజాన్ ఇండియా ప్రత్యేక కార్యక్రమాలు




**విజయవాడ మేజర్ న్యూస్ :** భాగస్వామి శ్రేయస్సు కోసం తన నిబద్ధతను బలోపేతం చేస్తూ, అమెజాన్ ఇండియా డయల్ 4242 సహకారంతో డెలివరీ భాగస్వామి కోసం అంబులెన్స్ సేవలను ప్రారంభించింది. ఈ ప్రయత్నం సురక్షత చర్యలను మెరుగుపరచడంతో పాటు, డెలివరీ అసోసియేట్‌ల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తుంది. అదనంగా, అమెజాన్ డెలివరీ సర్వీస్ పార్టనర్, వారి డెలివరీ అసోసియేట్‌లు, ఐ హావ్ స్పేస్, ఫ్లెక్స్ కార్యక్రమాలలో 50 వేల మంది భాగస్వాములకు ప్రయోజనాన్ని చేకూర్చే ఆరు నెలల సమగ్ర ఆరోగ్య క్యాంపెయిన్‌ను రూపొందించింది. డెలివరీ భాగస్వాములకు నేత్ర, దంత పరీక్షలతో సహా వారికి ఉచిత ఆరోగ్య పరీక్షలను అందించడంతోపాటు, కొనసాగుతున్న వారి సమగ్ర ఆరోగ్యం, మహిళా డెలివరీ భాగస్వాములకు ప్రసూతి కవర్‌తో సహా ప్రమాదవశాత్తు కవరేజీ గురించి అవగాహన కల్పించడం ఈ క్యాంపెయిన్ లక్ష్యం. డెలివరీ భాగస్వాములకు సురక్షితమైన, సహాయక వాతావరణాన్ని పెంపొందించడంలో అమెజాన్ అంకితభావాన్ని ఈ బలమైన ప్రయత్నాలు చాటి చెబుతున్నాయి. అవసరమైన వైద్య సేవలను అందుకోవడాన్ని నిర్ధారిస్తూ, సంపూర్ణ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, అమెజాన్ భారతదేశం వ్యాప్తంగా డెలివరీ భాగస్వాములను శక్తివంతం చేస్తూ, వారికి రక్షణ కల్పించడం పట్ల తన తిరుగులేని నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

## నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో వరద బాధితులను ఆదుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు చర్యలు చేపడుతూనే వున్నారు. తాజాగా విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామంలో వరద బాధితులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లె రఘునాథరెడ్డితో కలిసి నిత్యవసర వస్తువుల పంపిణీలో పాల్గొన్నారు. వరద బాధితులకు మేము సైతం ఆదుకుంటామంటూ సత్యసాయి జిల్లా నుంచి మాజీ మంత్రి రఘునాథరెడ్డి ముందుకు రావడం పట్ల ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు ఆయన్ని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వంతోపాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు కూడా వరద బాధితులను ఆదుకోవడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇటీవల వరద బీభత్సానికి మైలవరం నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరద బాధితులందరికీ అండగా ఉండి వారికి నిత్యం సహాయం చర్యలను పర్యవేక్షించారన్నారు. వరద విపత్తు సాయంతో పాటు పంట నష్ట పరిహారాన్ని కూడా అందజేశారని పేర్కొన్నారు. మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) తో పాటు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వీఆర్‌కు కోడూరు ఎస్ఐ శిరీష




**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న పి శిరీష మచిలీపట్నం వీఆర్‌కు పంపిస్తున్నట్లు కృష్ణా జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. మచిలీపట్నం రూరల్‌లో ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న కే.వాణిశ్యను కోడూరు ఎస్సైగా నియమిస్తున్నట్లు తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం కూటమి నాయకులు కోడూరు పోలీస్ స్టేషన్‌లో అత్యుత్సాహంతో నిర్వహించిన ఎస్సై జన్మదిన వేడుకలకు శిరీష కు శాపంగా మారాయి.

### పేకాట శిబిరాలపై పోలీసుల మెరుపు దాడి



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** మండలంలోని కూనపరాజు పర్వ గ్రామం లో పేకాట శిబిరంపై పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. ఎస్సై బి. మోహనరావు తెలిపిన వివరాల ప్రకారం తన సిబ్బంది తో కలిసి కూన పరాజుపర్వ గ్రామంలో పేకాట ఆడుతున్న 5 గురు,వ్యక్తులను అదుపులోనికి తీసుకొన్నారు. అనంతరం వారి వద్ద నుండి రూ.14150 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై బి.మోహనరావు తెలిపారు. మండలంలో ఎవరైనా జూదం నిర్వహిస్తే సహించలేదని అన్నారు.

## అకాల వర్షం ప్రజలకు ఇష్టం

### మొక్కజొన్న రైతులకు నష్టం



**కంచికచర్ల అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** గత వారం పది రోజులుగా ఎండ వేడి ఉక్క పోతతో అల్లాడుతున్న ప్రజలకు అకాల వర్షం ఉపశమనం కలిగినట్లు అనిపించింది. కంచికచర్లలో సోమవారం సాయంత్రం ఒక్క సారిగా వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘావృతమై భారీ ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది.ఉదయం నుంచి ఎండ వేడిమితో ఇబ్బందులు పడ్డ స్థానిక ప్రజల కు వర్షం పడడం ఊరటను కలిగించింది. ఈ అకాల వర్షం వల్ల మొక్కజొన్న పంట పండించిన రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. చేతికొచ్చిన పంట వర్షానికి తడిచి పాడైపోతుందని రైతుల ఆవేదన చెందుతున్నారు ఏది ఏమైనా ఈ అకాల వర్షం కొంత ఊరట ఇచ్చిన మరి కొంత నష్టాన్ని కలిగించే విధంగా ఉందనిపిస్తుంది.

### పేదలకు నూతన వస్త్రాల పంపిణీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** దసరా పండుగను పురస్కరించుకొని జి కొండూరు కాలనీకి చెందిన పలువురు పేదలకుజి కొండూరు మాజీ తెలుగు మహిళ అధ్యక్షురాలు, ఆరో వార్డు మాజీ మెంబర్ పెదగమళ్ళ పద్మావతి, వారి కుటుంబ సభ్యులు దసరా పండుగ సందర్భంగా పేదలకు చీరలను పంపిణీ చేశారు. రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా మాజీ కార్యదర్శి, జి కొండూరు లక్ష్మీనరసింహ చెన్నకేశవస్వామి దేవస్థానం, కోదండ రామాలయం మాజీ చైర్మన్ కీర్తిశేషులు పెదగమళ్ళ వెంకటేశ్వర రావు పేరుతో పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని డబుల్ మెజారిటీతో గెలిపించాలి

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని గెలిపించేందుకు నంది గామ నియోజకవర్గంలో శ్రేణులు అందరూ కష్టపడి పనిచేయాలని నంది గామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం నాడు స్థానిక కాకాని నగర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి కృష్ణ – గుంటూరు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు నియోజకవర్గ ముఖ్య నేతలు పట్టణ పోలింగ్ బూత్ ఇన్చార్జిలతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఆలపాటి రాజా మంత్రిగా, ఎమ్మెల్యేగా పార్టీకి ఎనలేని సేవలందించారని ఎంతో సౌమ్యమైన వ్యక్తి అని తెలిపారు. పట్టభద్రుల ఓట్లను షెడ్యూల్‌లోగా అధికంగా చేర్పించాలన్నారు. ఇప్పటి నుంచే అభ్యర్థి గెలుపునకు అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన సూపర్ –6 పథకాలను అమలు చేసి తీరుతుందని ఇప్పటికే పెన్షన్‌ను రూ.1000 పెంచి అందించడం జరిగిందని, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారని, నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ అందించడంతోపాటు మహిళలకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జీలు నందిగామ పట్టణ పోలింగ్ బూత్ ఇన్చార్జీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన కొండాలమ్మ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం కాశీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 8 గంటలకు సహస్రనామ కుంకుమార్చన, కుజదోష పరిహారములకు, శీఘ్ర వివాహములకు, కాత్యాయని మంత్ర హవనములు భక్తుల విజయ ప్రాప్తి, కాలా సర్ప దోష పరిహారం కాత్యాయని హోమం అత్యంత వైభవముగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో దేవస్థాన ప్రాంగణంలో జరిగిన భజన కార్యక్రమాన్ని తిలకించారు.శ్రీ అమ్మ వారి దర్శనార్థం కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక విచ్చేసారు. వారికి దేవస్థాన ఈవో ఆకుల కొండలరావు సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణా జిల్లా రిజిస్టర్ వి వి ఎస్ ఆర్ ప్రసాద్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ గుడివాడ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు అమ్మవారి దర్శనానికి విచ్చేసి ప్రత్యేక పూజలునిర్వహించారు. అశేషంగా భక్తులు శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు అమ్మవారి దేవస్థానములో పూజా కార్యక్రమములలో పాల్గొని, భక్తి భజన కార్యక్రమములను తిలకించి శ్రీ కొండాలమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# కార్మికులకు స్టీల్ ప్లేట్లు, కూరగాయలు, బియ్యం పంపిణీ



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** హనుమాన్ జంక్షన్ ఎంఎన్ఆర్ కాంప్లెక్స్ శ్రీశాన్వి ఫైనాన్స్ వద్ద కమ్మవారి ఐక్య సేవాసమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రిక్షా, ముఠా కార్మికులకు, స్టీల్ ప్లేట్లు, బియ్యము కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సమితి గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ పకృత వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులకు సహాయం అందించడంలో కమ్మవారి ఐక్య సేవా సమితి ముందుంటుందని ఇటీవల వరద బాధితులకు భోజనం, నిత్యవసర, వస్తువులు, వంట సామాగ్రి పంపిణీ చేసినట్లు అట్లూరి రాజశేఖర్ తెలియజేశారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ సమితి ద్వారా పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ సహకారంతో గత రెండు సంవత్సరాలుగా రిక్షా కార్మికులకు ప్రతి మంగళవారం భోజనం అందజేస్తున్నామని, భవిష్యత్తులో వారంలో ఒకరోజు నిరుపేదలకు నిత్యవసర వస్తువులు కూరగాయలు అందచేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సహాయ కార్యదర్శి పొట్టూరి సత్య ఫణీంద్ర కుమార్, చిగురుపాటి ఫణీంద్ర కుమార్, పరుచూరి ధీరజ్ మణికంఠ సాయి, సీనియర్ జర్నలిస్టులు చలమలశెట్టి శ్రీనివాసరావు, ధనియాల అప్పారావు, రామకృష్ణ, ప్రముఖ సామాజిక వేత్తలు పొతకమూరి చటర్జీ,పొతకమూరి మధు తదితరులు పాల్గొన్నారు.



# అత్యధిక ప్రాధాన్యత నిచ్చి అర్జీలు సకాలంలో పరిష్కరించాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే అర్జీల పట్ల అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్‌సిఎస్‌డిసి శ్రీదేవి మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలు, విజ్ఞప్తులను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వివరాలు అడిగి తెలుసుకుని తగిన విధంగా అర్జీలను పరిష్కరించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అర్జీలు అందే మీకోసం అర్జీలు ప్రామాణికంగా పరిష్కరించాలన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం అవుతుందంటే అవుతుందని చెప్పాలి. ఆర్థికపరమైన పెన్షన్లకు సంబంధించి స్పష్టంగా అర్జీదారులకు వివరించాలన్నారు. అంతేకానీ అనవసరంగా ప్రజలను కార్యాలయాలు చుట్టూ పదేపదే తిప్పించుకోరాదన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో కింది స్థాయి సిబ్బంది వరకు వారికి సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు ప్రభుత్వం పట్ల వ్యతిరేకత భావం ప్రజల్లో రాకుండా చూడవలసిన కనీస బాధ్యత అధికారులపై ఉందన్నారు.తన వద్ద నుండి ఏదైనా అర్జీ సంబంధిత అధికారికి పంపించినప్పుడు దానిని అన్ని విధాల సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. మరలా రెండవసారి అదే అంశం పైన తన వద్దకు రాకుండా చూడాలన్నారు. ఒకవేళ అర్జీ పరిష్కారంలో సమస్య ఉంటే ఎందుకు ఆ పని చేయడం లేదో ముందుగానే తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ప్రజల అర్జీలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత గడువు దాటకముందే పరిష్కరించాలన్నారు. ఏదైనా జిల్లా అధికారికి సంబంధించిన అర్జీ కాకపోయిన పక్షంలో చివరి గడువు వరకు వారి వద్ద పెట్టుకోకుండా దానిని వెంటనే తన దృష్టికి తీసుకుని వచ్చి సంబంధిత అధికారికి వెళ్లే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులు అందరిపై ఉందన్నారు. మీకోసంలో భాగంగా మొత్తం 135 అర్జీలు అందయి.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో కే.కన్నమ నాయుడు, డ్వామా పీడీ శివప్రసాద్, జిల్లా గృహ నిర్మాణ అధికారి ఎస్ వెంకట్రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, పౌరసరఫరాల డీఎం సృజన, ఆర్ అండ్ బి అధికారి లోకేష్, జిల్లా రిజిస్ట్రార్ గోపాల కృష్ణమూర్తి, డిటిడబ్ల్యూ ఫణి ధూర్జటి, విద్యుత్ శాఖ ఈఈ శ్రీనివాసరావు,డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీత భాయి, డీఎస్ఓ పార్వతి, డిఇఓ తహేరా సుల్తానా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సామూహిక ఎలుకల నివారణతో రైతుకు మేలు



### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని రైతులందరూ సామూహిక ఎలుకల నివారణ చేపట్టి తమ పంటలను కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. సోమవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో సామూహిక ఎలుకల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి గోడ పత్రిక ఆవిష్కరించారు. విత్తనం వేసినది మొదలు ధాన్యం అమ్మే వరకు ఎలుకలు వరి పైరుకు, ధాన్యానికి అపార నష్టం కలిగిస్తాయని, ఎలుకలను సమర్థవంతంగా నివారించుటకు వ్యవసాయ శాఖ వారు సూచించిన సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించవాలని రైతులకు సూచించారు.జింక్ ఫాస్ఫైడ్, బ్రోమోడైలోన్ లేదా అల్యూమినియం ఫాస్ఫైడ్ రసాయనాలను ఉపయోగించి రైతులు ఎలుకలను సామూహికంగా నివారించాలని, ప్రస్తుతం జిల్లా వ్యవసాయ శాఖ వారు బ్రోమోడైలోన్ మందును 100 శాతం రాయితీపై రైతు సేవా కేంద్రాలలో సరఫరా చేస్తున్నారని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్ పద్మావతి, జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి జె జ్యోతి, జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రావు, వ్యవసాయ శాఖ ఏడీ మణిధర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాచండీ దేవి అలంకారంలో అమ్మ దర్శనం



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** 71 ఏళ్ల చరిత్రలో ఇంద్రకీలాద్రిపై మొదటిగా సరికొత్త అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఈ అలంకారమే మహా చండీ దేవి. ఇంద్రకీలాద్రి కార్యక్రమాలకు అనుగుణంగా బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఇదే అలంకారములు వుంటాయి. ఈ నేపథ్యంలో సోమవారం మహాచండీ దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. తిరుపతికి చెందిన డా. శ్రీధరమల్లె ధనంజయ, ఫణిశ్రీ దంపతులు శ్రీ మహా చండీ అలంకారము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండ, ముండా అనే రాక్షసులను సంహరించడానికి ఆదిశక్తి చండిక అవతారం ఎత్తిందనీ ఖండ పరశు (గండ్ర గొడ్డలి) అనే ఆయుధంతో వారి తలలు నరికి వేసింది. కలియుగంలో మానవులలో వున్న చెడ్డ తనం తీవ్రతను తగ్గించడానికి దుష్టులను అంతంచేయడానికి అమ్మవారి అవతారం నేడు చాల అవసరం అని పండితులు భావిస్తున్నారు. చండీ దేవిని ఆవాహన చేయడం ద్వారా రాక్షస ప్రవృత్తిలో వుంటున్న మానవుల చెడు ఆలోచనలు, వారి దుష్ట ప్రవర్తనలను సంహరించేందుకు చండీ దేవి మళ్ళీ ఉద్భవిస్తుందని పండితుల అభిప్రాయం.దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కొరకు మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి, త్రిశక్తి రూపిణీగా శ్రీ మహాచండీ ఉద్భవించింది. చండీ అమ్మవారిలో అనేకమంది దేవతలు కొలువైఉన్నారు. శ్రీ మహా చండీ అమ్మవారిని ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్లేనని అంటున్నారు. అమ్మవారి అనుగ్రహం వలన విద్య, కీర్తి సంపదలు లభించి శత్రువులు మిత్రువులు మారడం ఏ కోర్కెలకోసం అయితే ప్రార్థిస్తామో అవి సత్వరమే నెరవేరతాయనేది విశ్వాసం.

## బాల శివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణ చిరువోల్లంక మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణా నదీ నడుమ వెలసిన బాలశివశంకర భగవాన్‌కు క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరత్ ఋతువు, ఆశ్వీజ మాసం, శుక్లపక్షం,చవితి తిథిని పురస్కరించుకుని సోమవారం ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ స్వామి వారికి నవవిధ అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ముందుగా స్వామి వారిని కృష్ణానదీజలాలతో అభిషేకించారు. ఆలయ అర్చకులు కాశీభట్ల సుబ్బయ్య శాస్త్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు గోత్రనామాలతో పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా దివిసీమ నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి కుమారస్వామి విగ్రహాలకు పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి వారి పుట్టలో పాలు పోసి పూలు, పండ్లతో పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ స్వయంగా పర్యవేక్షించారు.



## విద్యుత్ సరఫరా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విద్యుత్ సరఫరాలో సమస్యలు ఏర్పడినప్పుడు సత్వరమే పరిష్కరించాలని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సూచించారు. మండలి తన కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ ఇటీవల కోడూరు నాయుడు పేటలో విద్యుత్ సమస్యపై ప్రజలు రోడ్డు ఎక్కే వరకు తీసుకురావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆందోళనకు అవకాశం ఇవ్వకుండా సత్వరమే స్పందన ఉండాలని మండలి సూచించారు. ఈ సందర్భంగా ఉయ్యూరు డిఈఈ డి కృష్ణ నాయక్ మాట్లాడుతూ వరద ముంపు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో అవనిగడ్డ, చల్లపల్లి, ఎడిఈఈలు నడకుదిటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, పులి శివనాగేశ్వరరావు, సబ్ ఇంజనీర్లు టి ప్రసాద్‌లు, రాజు, గోపీలు పాల్గొన్నారు.

## సెంచరీ దాటిన టమోట ధర



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మార్కెట్‌లో టమోట ధర చుక్కలను చూపిస్తున్నాయి. సాధారణంగా వర్షాకాలంలో కూరగాయల ధరలు తగ్గాలి. ఈ సంవత్సరం మాత్రం అందుకు భిన్నంగా కూరగాయల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా అందరూ మెచ్చే టమోట చుక్కలు చూపిస్తూ కిలో ధర 100 పైబడి పలుకుతుండటంతో టమోటకి అందరూ బై బై చెబుతున్నారు. జిల్లాలోని రైతు బజార్లలో నిర్ణయించిన ధరకి విక్రయాలు సాగిస్తున్నారని కొనుగోలుదారులు వాపోతున్నారు. కిలో రైతు బజార్‌లో 60 రూ॥ ఉండగా 90 నుండి 110 రూ॥ వ్యాపారులు అమ్ముతున్నారు. ఇదేమి అని కొనుగోలుదారులు ప్రశ్నిస్తే మొత్తగా ఉండే టమోటాలు ఆ ధరలకు వస్తాయని, మార్కెట్‌లో విక్రయదారులు చెబుతున్నారు. దీనితో మధ్యతరగతి వినియోగదారులు టమోట వైపు చూడాలంటేనే భయపడుతున్నారు. ఇటీవల వచ్చిన వర్షాలు, వరదల కారణంగా లంక గ్రామాల్లోని లంక తోటలన్నీ పోవడంతో ఒక్కసారిగా కూరగాయల ధరలకు రెక్కలు వచ్చి ఆకాశాన్ని అంటాయి.

## రాజ్యలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గీతామందిరంలోని రాజ్యలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాజ్యలక్ష్మీ అమ్మవారు బత్తాయి, కూరగాయల అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ముందుగా ధర్మకర్త శ్రీహరిబాబు అమ్మవారికి పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారికి సహస్ర నామాలతో కుంకుమ అర్చనలు, సువర్ణ పుష్పాలతో అర్చనలు చేసి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని లలిత సహస్ర నామ సోత్ర, శ్రీలక్ష్మీ సహస్ర నామ సోత్ర పారాయణాలు చేయగా అర్చక స్వాములు దివి నరసింహామూర్తి, బాలకృష్ణమాచార్యులు, ఆదిత్యాలు భక్తులకు తీర్ధప్రసాదాలను వితరణ చేశారు.

## వైభవంగా 32వ వార్షిక దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



**నాగాయలంక, మేజర్ న్యూస్ :** నాగాయలంకలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి సమన్విత పార్వతీ సమేత శ్రీ నగరేశ్వర స్వామివారి ఆలయంలో 32వ వార్షిక దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో సోమవారం ఆలయ ప్రాంగణంలో జమ్మిచెట్టు కింద శ్రీవాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గమ్మ అమ్మవారికి తొలుత ఉదయం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిట్టా సాంబశివరావు పూజలు జరిపారు. ఆలయ అర్చకుడు బ్రహ్మశ్రీ కొల్లిపర సుబ్బారావు బ్రహ్మత్వంలో శాస్త్రోక్తంగా శ్రీపార్వతీ దేవిని శ్రీమహాచండీదేవి అలంకారంలో శ్రీ వాసవి మాతను అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కలశ పీఠం వద్ద పూజలో కొల్లూరు శివశంకర్-అహల్య దంపతులు పీటలపై కూర్చున్నారు. అనంతరం యాగశాలలో చండీ హోమం జరిపి పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఆర్.డబ్ల్యూ.ఎస్. ఏ.ఈ గా సుగుణకుమారి



**ఘంటశాల, అక్టోబర్ 7, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటశాల ఆర్. డబ్ల్యూ, ఎస్.ఏఈ.గా సుగుణకుమారి బాధ్యతలు సోమవారం చేపట్టారు. మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో యం.పి.డి.ఓ. డి. సుబ్బారావు ఆధ్వర్యంలో అన్ని పంచాయితీల కార్యాదర్శులు ఆమెకు పుష్ప గుచ్చం అందించి దుశ్శాలువాతో ఘనం సత్కారం చేశారు. ఆర్.డబ్ల్యూ.ఎస్. ఏఈ. సుగుణకుమారి మాట్లాడూతూ అందరితోనూ కలుపుగోలు తనంగా పోతూ స్వపక్షం, ప్రతిపక్షం అనే బేధం లేకుండా పనిచేసి మండల అభివృద్ధి కి తన వంతు బాధ్యతగా ఉంటూ ప్రజలకు జవాబుదారీగా ఉంటానన్నారు.

## గాయపడిన చిన్నాను పరామర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం చోరగుడి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి శస్త్రచికిత్స చేయించుకున్న తోట మలాకిరావు (చిన్న) ను పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా సోమవారం పరామర్శించారు. స్వస్థ చికిత్స అనంతరం చోరగుడిలోని స్వగఅహంలో ఆయన విశ్రాంతి తీసుకుంటుండగ ఎమ్మెల్యే పరామర్శించి ప్రమాదానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యూరు శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





**పామర్రు అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గం పరిధిలోని తోట్ల వల్లూరు మండలం రొయ్యూరులో నూతనంగా ప్రతిష్టించిన శివాలయంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లుక్కే సాయిరాం ప్రసాద్ గౌడ్ వారి సోదరుడు మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి లుక్కా రేణుకా రావు ల దాతఅత్వంతో తయారు చేయించిన వెండి కిరీటాన్ని ఎమ్మెల్యే కుమార్ రాజా చేతుల మీదుగా దేవస్థానంలో బహుకరించారు. గ్రామస్తులు దాతఅత్వంతో దేవస్థానంలో నూతన ప్రతిష్టలు జరగడం వారి ఐక్యతను చాటుతోందని, గ్రామాభివఅద్ధిలో కూడా ఇదే విధమైన చొరవను చూపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు లుక్కా రమణ, ఉప్పులూరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మచిలీపట్నంలో సీఎన్‌జి గ్యాస్ కొరతను వెంటనే పరిష్కరించాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్:** మచిలీపట్టణంలో సీఎన్జీ గ్యాస్ కొరత వలన ఉపాధి కోల్పోయిన ఆటోకార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటి యు కృష్ణాజిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం కృష్ణా జిల్లా అధికారుల డిమాండ్ చేశారు. ఈరోజు గత నాలుగు రోజుల నుండి సిఎన్జి గ్యాస్ కొరత వలన ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికుల ఉపాధి కాపాడండి అని కోరుతూ మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్ నుండి ధర్నా చౌక్ వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నంలో సిఎన్జి గ్యాస్ కొరత వలన గత నాలుగు రోజుల నుండి సుమారుగా 500 మంది కార్మికులకు కిరాయిలు లేక ఇబ్బంది పడుతున్నారని, ఇంత ఇబ్బందిలో కూడా బజాజ్ షోరూం ఫైనాన్స్ వారు "ఈ మ్ ఐ లు" కట్టాల్సిందేనని చెప్పటం దుర్మార్గమని ఆయన అన్నారు జిల్లా ముఖ్య పట్టణమైన మచిలీపట్నంలో ఒకే ఒక్క గ్యాస్ బంక్ ఉండటం వలన, మచిలీపట్నంలో నిర్వాక్కుల నిర్లక్ష్యం వలన పామర్రు, పెడన గుడివాడ,నాగాయ లంక వెళ్లి గ్యాస్ ఫిల్ చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, దానివల్ల ఆర్థిక భారం మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. గ్యాస్ కొరతను వెంటనే పరిష్కరించి 24 గంటలు బంకులో సిఎన్జి గ్యాస్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరీముల్లా, షేక్ బాజీ,అబ్దుల్ ఖయ్యూం, కంచర్లపల్లి శ్రీనివాసరావు, సునీల్ రాజేష్, రమేష్ నాయుడు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపకారవేతనాలు పంపిణి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాకినాడలోని బి ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ భారత లక్ష్మి సూచించారు. ఎం ఏ ఖాదర్ ఖాన్ ట్రస్ట్ విజయవాడ వారి ఆధ్వర్యంలో ముస్లిం షాదీఖానా లో ప్రతిభావంతులైన 15 మంది విద్యార్థులకు రూ. లక్ష ఉపకారవేతనాలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన భారత లక్ష్మి మాట్లాడుతూ చల్లపల్లి కి చెందిన ముజీనా బాను తన తండ్రి పేరుమీద ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు సహకారం అందించడం స్ఫూర్తి దాయాకమన్నారు. తన సొంత గ్రామానికి సేవా చేయాలానే దఅక్పధంతో 2017 నుండి ప్రతీ సంవత్సరం నిరుపేదలైన ప్రతిభవంతులకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్య తొ పాటు క్రమశిక్షణ అలవర్చుకొని సమాజ సేవ చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు ముజీనా బాను, నసీరుద్దీన్, మునీర్ ఖాన్, జహీరుద్దీన్, మసీద్ కమిటీ అధ్యక్షులు నసీమ్ ఘోరీ, ఉపాధ్యాయులు కస్తూరి సుభాషిణి, ఎం. డి. అస్లాం బాషా, మొహమ్మద్ ఖాజా తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న వెలుగు కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కుమార్ రాజా





**పామర్రు అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలంలో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన స్త్రీ శక్తి భవనం నిరుపయోగంగా ఉండటంతో ఆ భవనాన్ని స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా సోమవారం పరిశీలించారు. పమిడిముక్కలలోని మండల పరిషత్ పాఠశాల ప్రాంగణంలో సుమారు 13సంవత్సరాల క్రితం రెండు అంతస్తులుగాఈ భవనాన్ని నిర్మించారు. క్రింద విభాగం వెలుగు కార్యాలయం గాను, మొదటి అంతస్తు జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయాలుగా వినియోగించేందుకు అనుకూలంగా నిర్మించారు. అయితే గత పది సంవత్సరాలుగా ఇందులో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. వెలుగు కార్యాలయం వీరంకిలాకు సెంటర్లో అద్దె భవనంలో ఉండగా, జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయం మండల పరిషత్ కార్యాలయంలో ఒక చిన్న గదిలో నిర్వహిస్తున్నారు. దీంతో ఆయా పనుల మీద ఆ కార్యాలయాలకు వచ్చే మహిళలు, ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన ఈ భవనాన్ని పరిశీలించారు. భవనం నిరుపయోగంలో ఉండి శిథిలావస్థకు కూడా చేరే ప్రమాదం ఉందని, వెంటనే భవనాన్ని వినియోగంలోనికి తీసుకువచ్చేలా అధికారులతో మాట్లాడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పంచాయతీరాజ్ ఏఈ పృధ్వీరాజ్, వెలుగు ఏపిఎం వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, నాదెళ్ల సుబ్రమణ్యేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు..

## విచ్చలవిడిగా అనుమతులు లేని మిశ్రమ ఎరువులు అమ్మకాలు



**నాగాయలంక, మేజర్ న్యూస్ :** నాగాయలంకలో వ్యవసాయ శాఖ అనుమతులు లేని, రైతులకు ఉపయోగపడని మిశ్రమ ఎరువులను కొంతమంది ఎరువుల దుకాణం దారులు ఎక్కువ ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు... హనుమాన్ జంక్షన్ సమీపంలోని పెర్టీనోవా కంపెనీ నుంచి 17.17.17, 19. 19.19, 10. 26. 26 మిశ్రమ ఎరువుల ను వ్యాపారస్తులు 700 రూపాయలకు కొనుగోలు చేసి బిల్లు లేకుండా రైతులకు 1000 నుంచి 1300 వరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. రైతుల్ని మభ్యపెట్టి ఈ ఎరువులు పొలాలకు బాగా పని చేస్తాయని నమ్మించి మోసం చేస్తున్నారు.. వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ దందాకి తెర లేపుతున్నారు కొంతమంది వ్యాపారస్తులు..

# లడ్డు ప్రసాదం నాణ్యతలో రాజీపడేది లేదు





**అత్యంత నాణ్యత ప్రమాణాలతో లడ్డు ప్రసాదం తయారీ**

**మూలా నక్షత్రం రోజు కోసం రెండున్నర లక్షల లడ్డూలు సిద్ధం**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** లడ్డు ప్రసాదం నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని.. అత్యంత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ అమ్మవారి లడ్డు, అన్న ప్రసాదాలను తయారు చేయడంతో పాటు భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు అవసరమైన లడ్డూలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన తెలిపారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విజయవాడ బ్రాహ్మణ వీధిలో నిర్వహిస్తున్న లడ్డూ ప్రసాద తయారీ కేంద్రం (లడ్డూ పోటు), అన్న ప్రసాద తయారీ కేంద్రాలను కలెక్టర్ సృజన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన అమ్మవారి లడ్డు ప్రసాదాల తయారీలో అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రసాదం తయారీకి విజయ నెయ్యిని వాడుతున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు శాంపిల్స్ ను పరీక్షలు నిమిత్తం ల్యాబ్ కు పంపడం జరుగుతోందని, ఫలితాలను నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. లడ్డు పోటు,అన్న ప్రసాద తయారీకి వినియోగించే ముడి సరుకులు, ద్రవ్యాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఫుడ్ సేఫ్టీ ఎస్వోపీ ప్రకారం ధ్రువీకరించిన మేరకు నాణ్యమైన



ముడి సరుకులను వినియోగిస్తున్నారని, తయారీ విధానంలో జాగ్రత్తలు పాటిస్తున్నారన్నారు. నవరాత్రి ఉత్సవాలలో ఇప్పటివరకు ప్రతిరోజు 60 నుంచి 70 వేల వరకు లడ్డూలను విక్రయిస్తున్నట్లు వివరించారు. మొత్తంగా నవరాత్రి ఉత్సవాలలో 25 లక్షల లడ్డూలు విక్రయించే అవకాశం ఉందన్నారు. మూలా నక్షత్రం సందర్భంగా భక్తుల సంఖ్య అసాధారణ స్థాయిలో ఉంటుందన్నారు. అదే సమయంలో లడ్డు ప్రసాదానికి కూడా డిమాండ్ పెరుగుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రెండున్నర నుంచి మూడు లక్షల లడ్డూలను సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైతే ప్రసాద విక్రయ కేంద్రాలను అప్పటికప్పుడు పెంచేందుకు దేవస్థానం సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు.

ఇప్పటికే కనకదుర్గ నగర్ తో పాటు రైల్వే స్టేషన్, బస్టాండ్, భవాని ఘాట్లలో కూడా ప్రసాద విక్రయ కేంద్రాలు ఉన్నాయని భక్తులు ఆయా కేంద్రాల్లో కూడా కొనుగోలు చేయవచ్చునన్నారు. లడ్డూలు ఎక్కువ కాలం నిలువ ఉండేలా అత్యంత నాణ్యత కలిగిన శనగపిండి, పంచదార, నూనె, నెయ్యి, జీడిపప్పు, కిస్మిస్, యాలకుల పొడి వాడుతున్నట్లుగా గమనించారు. అత్యంత పరిశుభ్ర వాతావరణంలో ఈ లడ్డు ప్రసాదం తయారు అవుతోందని వివరించారు. లడ్డు తయారీ కేంద్రాల నుంచి ఇతర ప్రాంతాల లడ్డు విక్రయ కేంద్రాలకు రవాణా చేసే సమయంలో రవాణా వాహనాలకు ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను చక్క దిద్దాలని పోలీస్ అధికారులకు సూచించామన్నారు. అన్న ప్రసాదం విషయంలోనూ నాణ్యతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు వివరించారు. రోజుకు 25 వేల మందికి అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు. కట్టె పొంగలి, పులిహోర, దద్యోజనం కూడా భక్తులకు అందిస్తున్నట్లు తెలిపారు. అన్న ప్రసాదంపై భక్తులు అత్యంత సంతఅప్తి వ్యక్తం చేస్తున్నట్లు వివరించారు. మూలా నక్షత్రం రోజు జగన్మాత సరస్వతి దేవిగా దర్శనం ఇస్తారు. మన పురాణ గ్రంథాల ప్రకారం అలంకారాలలో ఈ అలంకారానికి ఒక విశిష్టమైన గుర్తింపు ఉంది. సర్వ విద్యలకు అనుష్టాన దేవత అయిన సరస్వతి రూపాన్ని దర్శించేందుకు భక్తులు ప్రాధాన్యత ఇస్తారని, సరస్వతి దేవి రూపంలో ఉన్న జగన్మాతను దర్శించుకుంటే సర్వవిద్యాపారంగతులు అవుతారనే అచంచలమైన విశ్వాసంతో భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాట్లు అన్ని ఇప్పటికే చేశామన్నారు. ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, అన్నదానం కేంద్రాలలో ఏర్పాట్లు, మంచినీరు, మజ్జిగ, పసిపిల్లలకు వేడి పాలు వంటి అవసరాలతో పాటు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. లడ్డు పోటు, అన్న ప్రసాద తయారీ కేంద్రాల తనిఖీలలో కలెక్టర్ వెంట ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. రమ, ఏ.ఈ.ఓ. పి. చంద్రశేఖర్, సూపరింటెండెంట్ వై. హేమదుర్గ, సిబ్బంది కే. సీతారామయ్య, జగన్నాథరావు, ఆదినారాయణ, ఎ.కే.డి. కఅష్ణ తదితరులు ఉన్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే చెల్లించాలి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే చెల్లించాలని ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర్ రావు ప్రభు త్వాన్ని కోరారు. సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలోని రెవెన్యూ భవన్ నందు ఉదయం జరిగిన పత్రికా సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు మా ట్లాడారు. రాష్ట్రంలో నేడు మెజారిటీ ఉద్యోగుల కోరుకున్న ప్రభుత్వం అధికారం లోకి రావడంతో ఈ కూటమి ప్రభుత్వం పై ఎన్నో ఆశలు ఉద్యోగులు పెట్టుకున్నారు అని తెలిపారు. ఇంటి అద్దె చెల్లింపు, నెల వారి సరుకులు, పిల్లల స్కూలు ఫీజులు, మెడికల్ ఖర్చులు, లోన్లు, తదితర విషయాల్లో తీవ్ర ఆర్థిక ఇబ్బందికి గురైై గత ప్రభుత్వ హయంలో అప్పులకోసం చేయి చాచాల్సి వచ్చి అత్మభినాం చంపుకునే పరిస్థితి నుండి నేడు ఠంచనుగా ఒకటో తేదీన జీతం/పెన్షన్ చెల్లిస్తూ, గతంలో కోల్పోయిన గౌరవాన్ని ఆత్మాభిమానాన్ని కాపాడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఏ.పి.జే.ఏ.సి అమరావతి పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. 2022 నుండి పదవీ (రిటైర్) విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అనగా ఎన్క్యాష్మెంట్ ఆఫ్ ఎర్నెడ్ లీవు,జి.ఐ.ఎస్/ ఏ.పీ.జి.యల్.ఐ,డి.ఎ / పీ.ఆర్.సి అర్రియర్స్ లాంటి ఆర్థిక ప్రయోజనాలు నేటికీ అందక పోవడంతో వారంతా తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అగుచున్నారు తెలుపుతూ. 62 సంవత్సరాల వయసులో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని ఈ రోజుల్లో దాదాపు 3 దశాబ్దాల పైబడి గౌరవప్రధంగా విధులు నిర్వర్తించి రిటైర్ అయిన ఉద్యోగికి సకాలంలో పదవీ విరమణ ప్రయోజనాలు అందకపోవడంతో కుటుంబంలో మెడికల్ ఖర్చులు,బిడ్డల చదువులు , పెళ్ళిళ్ళు చేయడం కోసం అధిక వడ్డీలతో అప్పుల కొరకు చేయి చాచాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కనుక

ప్రభుత్వం వెంటనే కల్పించుకుని వారికి చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలు, బకాయిలు వెంటనే చెల్లించాలని తద్వారా రిటైర్ అయిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఉద్యోగులు, ఉపాద్యాయులకు చెల్లించాల్సిన సరెండర్ లీవ్ బిల్లులు సి.ఎఫ్.ఏం.ఎస్. లోనే రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండి, వాటి తాలూకా ఇన్కమ్ టాక్స్ కూడా కట్టించుకున్నప్పటికీ బిల్లులు మాత్రం నేటికీ ఉద్యోగులకు జమ కాలేదన్నారు. మరీ ముఖ్యంగా రేయింబవళ్ళు కష్టపడి పనిచేసే పోలీసు ఉద్యోగులకు గత రెండు సంవత్సరాలుగా సరెండర్ లీవులు సకాలములో పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనుక కనీసం వీరికైనా సరే దసరా పండుగకు వారికి న్యాయబద్ధంగా చెల్లించాల్సిన సరెండర్ లీవులు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.గతంలో ప్రకృతి వైపరీత్యాలు, కరోనా మహమ్మారి సమయంలో ఉద్యోగుల రెండు రోజుల వేతనాన్ని, నెల జీతాల చెల్లింపు వాయిదా వేసుకుని ప్రభుత్వానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఇటీవల ఎడతెరిపి లేని వర్షాలు, బుడమేరు వాగు వరద విజయవాడ ను అతలాకుతలం చేసిన నేపథ్యంలో వరద బాదితుల ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒక రోజు మూల వేతనాన్ని విరాళంగా ఇచ్చి ప్రభుత్వానికి అండగా నిలబడ్డారు. ప్రభుత్వం అసెంబ్లీ లో చేసిన ప్రకటన ప్రకారం ఉద్యోగులకు సుమారు 22 వేల కోట్లు బకాయిలు చెల్లించాల్సి (డి.ఎ/పీ.ఆర్.సి అర్రియర్స్ తదితర) ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కనీసం రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగులు దాచుకున్న జీ.పీ.యఫ్/ఏపీ జీ యల్ ఐ డబ్బులు, ఉద్యోగులకు, పోలీసులకు సరెండర్ లీవులు వెంటనే చెల్లించాలని కోరారు.

మిగిలిన వేల కోట్ల బకాయిలు,ఐ.ఆర్ ప్రకటన, 12వ పీ.ఆర్. సీ అమలు తదితర అంశాలుపై ముఖ్యమంత్రి వీలైనంత త్వరగా ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి, తగు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ పత్రికా సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కోశాధికారి, పంచాయతీ రాజ్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనపర్తి సంగీతరావు, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిసెట్టీ వెంకట రాజేష్, ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యస్. మల్లేశ్వరరావు, ఏఎన్ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి జి.సులోచనమ్మ, గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికపాటి బ్రహ్మయ్య, కర్నూలు జిల్లా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ వి.గిరి కుమార్ రెడ్డి, నంద్యాల జిల్లా చైర్మన్ పి.రామచంద్ర రావు, రెండు జిల్లాల జేఏసీ అమరావతి నాయకులు పాల్గొన్నారు.

# సరికొత్త టెక్నాలజీలతో మాక్సివిజన్ ఐలో కంటి చికిత్స

**స్మైల్ 500 టెక్నాలజీ యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**








**విజయవాడ ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కంటి చికిత్సలో ఎప్పటికప్పుడు సరికొత్త టెక్నాలజీలు అందుబాటులోకి తీసుకువస్తు ప్రజలకు వైద్యం అందిస్తున్న మాక్సివిజన్ ఐ హస్పటల్ యాజమాన్యాన్ని అభినందిస్తున్నానని సెంట్రల్ ఎమ్మెల్యే బండా ఉమామహేశ్వరరావు అన్నారు. బందర్ రోడ్డులోని మాక్సివిజన్ ఐ హస్పటల్‌లో అత్యాధునిక స్మైల్ 500 టెక్నాలజీ సేవలను సోమవారం డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి, మాక్సివిజన్ గ్రూప్ సిఈఓ వీ.ఎస్.సుదీర్ లతో కలిసి బోండా ఉమా ప్రారంభించారు. అనంతరం డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్మైల్500 టెక్నాలజీని ప్రవేశపెట్టడం రెఫ్రాక్టివ్ శస్త్ర చికిత్సలో ఎంతో ముందడుగని, ఖచ్చితత్వంతో పాటు వేగవంతంగా కోలుకునే విధంగా ఈ చికిత్స ప్రత్యేకత అని ఖచ్చితత్వంతో పాటు వేగవంతంగా కోలుకునే విధంగా ఈ చికిత్స ప్రత్యేకత అని అన్నారు. ఈ చికిత్స విధానం ద్వారా రోగులకు మినిమల్ ఇన్వేసివ్ పద్ధతిలో స్పష్టమైన దృష్టిని పొందే అవకాశం కల్పిస్తున్నామని, సంప్రదాయ లాసిక్ కంటే చిన్న గాటు ద్వారా శస్త్ర చికత్స చేయడం వలన డ్రై ఐ, ఇతర సమస్యలు తగ్గుతాయని, కార్నియా బలం మరింత కాపాడబడుతుందని తెలిపారు. అద్దాలు, కాంటాక్ట్ లెన్సెస్ పై ఆధారపడకుండా ఉండాలనుకును వారికి అత్యుత్తమ, సురక్షితమైన శాస్త్రచికిత్స పద్ధతని తెలిపారు. అనంతరం వీ.ఎస్. సుదీర్ మాట్లాడుతూ విజయవాడలోనే అత్యాధునిక రెఫ్రాక్టివ్ శస్త్రచికిత్సలను అందించడం ఈ టెక్నాలజీ ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ.ఏ.వి.రామలింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక సరఫరాకు చర్యలు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని వినియోగదారులకు ఉచిత ఇసుకను అందించేందుకు టెండర్ ప్రక్రియ ద్వారా ఏజెన్సీని గుర్తించి ఖరారు చేయాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం ఉదయం కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రీచ్ లలో ఇసుక తవ్వి వాహనముల ద్వారా సమీపంలోని స్టాక్ యార్డులకు చేర్చడం, రవాణా నిమిత్తం ర్యాంపుల నిర్మాణం, అప్రోచ్ రహదారుల నిర్వహణ, స్టాక్ యార్డులలో వినియోగదారుల వాహనాలకు ఇసుక లోడింగ్ చేయడం వంటి ప్రక్రియలకు ఏజెన్సీలను గుర్తించేందుకు నిర్ణీత సమయంలోగా టెండర్ ప్రక్రియను చేపట్టి ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఏజెన్సీని ఖరారు చేసేందుకు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా గనులు భూగర్భనరులు, రవాణా, ఇరిగేషన్ శాఖ అధికారులతో కూడిన సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. స్టాక్ యార్డుకు కనీసం ఇద్దరు చొప్పున షిఫ్ట్ పద్ధతిలో పోలీసు, రెవెన్యూ సిబ్బందిని నియమించడం, సీసీటీవీల ఏర్పాటు, మొబైల్ ఫోన్లు, పాయింట్ ఆఫ్ సేల్ మిషన్ల కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి గందరగోళం తలెత్తకుండా ఉండేందుకు ఇసుక రీచ్‌లకు సరిహద్దులను నిర్ణయించి సీసీ పిల్లర్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. తాడిగడప మున్సిపాలిటీకు మంజూరైన పనులను చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఏ ఎస్ పి ప్రసాద్, బందరు ఆర్డీఓ కే స్వాతి, గనులు భూగర్భ వనరుల శాఖ ఏడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గంగా దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవార్లు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దివిసీమలోని అమ్మవార్లు గంగా దేవిగా దర్శనం ఇచ్చారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5 వ రోజు అయిన సోమవారం రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి దేవాలయంలో అమ్మవారిని ఆలయ అర్చకులు ఘంటశాల సంతోష్ పవన్ కుమార్ శర్మ అమ్మవారిని గంగా దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం, సాయంత్రం విశేష పూజలు అనంతరం కుంకుమ అర్చనలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని సామూహికంగా లలిత సహస్ర నామ పారాయణం చేశారు. గ్రామదేవతగా వీరాజిల్లుతున్న లంకమ్మ అమ్మవారిని దసరా ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు గంగా దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. 5వ వార్డులోని కంచి కామాక్షమ్మ అమ్మవారి ఆలయంలో, 3 వ వార్డులోని రామాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని, మండల పరిధిలోని వేకనూరు లోని మాదివాడ వారి అంకాలమ్మ అమ్మవారి గంగా దేవిగా, ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో పార్వతి అమ్మవారిని, మోదుమూడి గ్రామంలో ఆదిశేషుని దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవార్లను గంగా దేవిగా అలంకరించి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. రాజశేఖర స్వామి దేవస్థానం, లంకమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయాల కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు స్వయంగా పర్యవేక్షించగా ఆయా ఆలయాల్లో ఉత్సవ కమిటి నిర్వాహాకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## భక్తి శ్రద్ధలతో లక్ష్మీ కుబేర అర్చన

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నగరంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజైన సోమవారం ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. స్థానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ పార్వతీదేవి, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు సహస్రనామ కుంకుమార్చనలు, నగరేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన లక్ష్మీ కుబేర అర్చన కార్యక్రమంలో సువాసినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఐశ్వర్య ప్రదాయిని లక్ష్మీదేవి, ధనాధిపతి కుబేరుల యంత్రాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించారు. సాయంత్రం ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం సభ్యులు శ్రీ లలితా సహస్రనామ పారాయణ గావించారు. సుప్రసిద్ధ సంగీత కళాకారిణి సింగరాజు కళ్యాణి, వారి శిష్యబఅందం నిర్వహించిన సంగీత కార్యక్రమం శ్రోతలను భక్తి సంద్రంలో ఓలలాడించింది. రాత్రి పంచ వాయిద్యాలతో నక్షత్ర హారతి, మంత్ర పుష్పాలతో కార్యక్రమాలు ముగిశాయి. మచిలీపట్నం అవోపా సభ్యులు ఉభయదాతలుగా వ్యవహరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా ఆలయ పాలకవర్గ అధ్యక్షుడు మామిడి మురళీకఅష్ణ, ఉపాధ్యక్షుడు సామా వెంకట లక్ష్మీ కాంతారావు, కోశాధికారి ఉడత్తు శ్రీనివాస రావు, సహాయ కార్యదర్శి బైసాని హయగ్రీవ రావు అన్ని ఏర్పాట్లు చేసారు.

## నూతన ఎంపీడీవోని సన్మానించిన కూటమినేతలు



**కోడూరు మేజర్ న్యూస్ :** మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సుధా ప్రవీణ్‌ని కోడూరు మండలం కూటమి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శ్యాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆటుపాట్లను ఎదుర్కొని అయినా సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసే ప్రయత్నం చేస్తున్నారు. కనుక మీరు కూడా మండల అభివృద్ధిలో భాగస్వామి అయి అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఉల్లి శేషగిరి, ముద్దినేని చంద్రావు, బచ్చు వెంకటేష్, దామెర్ల నారాయణ, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వనదేవత అమ్మవారి రూపంలో అమ్మదర్శనం



**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు మండలం లింగారెడ్డిపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ గోకర్ణేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారంశ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారు శ్రీ వనదేవత అమ్మవారి రూపంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. కావున భక్తులందరూ పాల్గని అమ్మవారి తీర్థప్రసాదాలు సేకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావలసిందిగా ఆలయ ఈఓ సిహెచ్.సుధాకర్ రావు తెలిపారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999